క్లుప్తంగా

రక్తదాన శిబిరం



రక్తదాతలను అభినందిస్తున్న సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు

గజపతినగరం: సహాయ స్ఫూర్తి ఫౌండేషన్, అమ్మసేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పురిటిపెంటలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహిం చారు. శిబిరంలో 20 మంది యువకులు రక్తదానం చేశారని సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాయి కుమార్, సాయిరేవంత్ తెలిపారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, అపోహలు వీడి 18 ఏళ్లు నిండిన వారంతా రక్తదానం చేయవ చ్చని చెప్పా రు. శిబిరంలో 15వ సారి రక్త దానం చేసిన ప్రమీళారాణి అనే మహిళను అభి నందించారు. ఆయా ఫౌండేషన్‌ల సభ్యులు, సమాజ సేవకులు పి.దుర్గా ప్రసాద్, పి.వెంక టరమణ, విశ్వనాథశాస్త్రి, అజయ్, కార్తీక్, ఎం .తాతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ కార్డులకు దరఖాస్తు చేసుకోండి

దత్తిరాజేరు: గ్రామాల్లో ఏప్రిల్ నెల నుంచి ప్రారంభించనున్న కొత్త ఉపాధి హామీ పను లకు హాజరు కావాలనుకునే జాబ్ కార్డులు లేని వారు జాబ్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆపథకం ఏపీఓ అప్పల నాయుడు ఆది వారం ఓ ప్రకటనలో సూచిం చారు. గ్రామాల్లోని ఫీల్డ్ అసిస్టెంట్లకు కాని, మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాల యంలో కాని ఆధార్, రేషన్‌కార్డ్, బ్యాంక్ ఖాతా జెరాక్స్ పత్రాలను జతచేసి దరఖాస్తు లు అందజేయాలని పేర్కొన్నారు.

అభినందన



విద్యార్థి రోహిత్‌ను అభినందిస్తున్న ఆర్డీఓ శాంతి

చీపురుపల్లి: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్‌ఎంఎంఎస్) కోసం 2023 డిసెంబర్ 3న జాతీయస్థాయిలో అర్హత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో స్థానిక రామాంజ నేయకాలనీ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి ఆరిక రోహిత్ ప్రతిభ కనబరిచి ఉప కారవేతనానికి అర్హత సాధించాడు. విద్యార్థి రోహిత్‌ను ఆర్డీఓ బి.శాంతి పట్టణంలోని తన కార్యాలయంలో ఆదివారం అభినందించారు. రోహిత్‌కు తొమ్మిదవ తరగతి నుంచి ఇంటర్ మీడియట్ వరకు ప్రతీ సంవత్సరం రూ.12 వేల చొప్పున ఉపకార వేతనం అందనుంది. ఉపా ధ్యాయుడు తిరుపతిరాజు, దీవెన, శ్రీరాము లు, శ్రీను, వినోద్ పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి అభిషేకాలు



అమ్మవారికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు

చీపురుపల్లి: పట్టణంలోని కనకమహాలక్ష్మి ఆలయంలో అమ్మవారికి అర్చకులు ఆదివారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. తెల్లవారు ఝామున 5 గంటల నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకు న్నారు. ఆలయం వద్ద మధ్యాహ్నం దేవ స్థానం చైర్మన్ ఇప్పిలి గోవింద, వైస్ చైర్మన్ సూరు కుమార్ నేతృత్వంలో అన్నప్రసాద వితరణ చేశారు.

షిర్డీసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు

లక్కవరపుకోట: మండలంలోని గోల్డ్‌స్టార్ జంక్షన్ సమీపంలోని షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద ఆదివారం తీర్థం నిర్వహిం చారు. ఈసంద ర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం భారీ అన్నసమారాధన నిర్వ హించారు. షిర్డీసాయి బాబాను ఎంపీపీ గేదెల శ్రీనివాసరావుతో పాటు అధిక సం ఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

బొండపల్లి: పలు మద్యం కేసుల్లో సీజ్‌చేసిన నాలుగు ద్విచక్ర వాహనాలను స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం ఉదయం 9 గంటలకు వేలం వేయనున్నట్లు ఎస్‌ఐ కె.లక్ష్మణరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్యాషన్ ప్లస్, బజాజ్ ప్లాటినా,యాక్టివా, హీరోప్యాషన్‌ప్రో బైక్‌లను వేలం వేయను న్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వే లం పాటలో పాల్గొనవచ్చని సూచించారు.

ఆటో వేలం..

దత్తిరాజేరు: సారా అక్రమ రవాణా కేసులో సీజ్ చేసిన ఆటోను ఎస్.భూర్జవలస పోలీస్ స్టేషన్‌లో సోమవారం వేలం వేయనున్నట్లు ఎస్‌ఐ లక్ష్మీప్రసన్నకు మార్ ఆదివారం ఓ ప్రక టనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఉదయం 10 గంటలకు నిర్వహించే వేలం పాటలో పాల్గొనవచ్చని సూచించారు.

పల్లెల్లో ప్రగతి వెలుగులు



గర్భాం సచివాలయ భవనం- 2

- గర్భాం సచివాలయం -1, 2 పరిధిలో రూ.6.44 కోట్లతో అభివృద్ధి
- గర్భాం, బోడందొరంవలస, చినమంత్రిపేట, పెదమంత్రిపేట, లెంకపేట గ్రామాల్లో తారు, సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం
- ఇంటింటికీ తాగునీటి కుళాయిల ఏర్పాటు
- నాడు- నేడులో భాగంగా రూ.66లక్షలతో ఉన్నత పాఠశాల అభివృద్ధి
- పథకాల రూపంలో ప్రజలకు చేకూరిన లబ్ధి రూ.39 కోట్లు



మెరకముడిదాం: మండలంలో గర్భాం సచివాలయం-1, 2 పరిధి గ్రామాల్లో అభి వృద్ధి పరుగులు తీస్తోంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక గర్భాం మేజర్ పంచాయతీలో గర్భాం, బోడందొరవలస, చినమంత్రి పేట, పెదమంత్రిపేట, గర్భాం కొత్త వీధి, లెం కపేట గ్రామాలను, అలాగే నరసయ్య పేట పంచాయతీని కలిపి రెండు సచివాల యాలు ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి వైఎస్.జ గన్‌మోహన్‌రెడ్డి పరిపాల నలో తీసుకువచ్చిన సం స్క రణలకు తోడు మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు,ఎంపీ బెల్లాన చం ద్రశేఖర్ చొరవతో గర్భాం సచివాలయం-1, 2 పరిధిలోని గ్రామాలు అభివృద్ధి బాట పట్టాయి. మౌలికవసతులు మెరుగుపడడంతో పాటు ప్రజలను ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న రోడ్లు, తాగునీరు ఇతర సమస్యలకు పరిష్కారం లభించింది. సచివాలయాల ద్వారా ప్రజలకు ప్రభు త్వ సేవల న్నీ గ్రామాల్లోనే అందుతున్నాయి. పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందుతుండడంతో ప్రజలు ఆనం దం వ్యక్తం చేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వం కంటే మెరుగ్గా అభివృద్ధి జరిగిందని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందాయని ప్రజలు అంటున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఈ రెండు సచివాలయాల పరిధిలో సుమారు రూ. 6.44 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా...పథ కాల రూపంలో ప్రజలకు రూ.39.58 కోట్లు అం దాయి. రూ. 42 లక్షలతో గ్రామాల్లో సీసీ రోడ్లు, కాలువలు, రూ. 80 లక్షలతో రెండు సచివాలయ భవనాలను, రూ.43.60.లక్షలతో రెండు రైతుభ రోసా కేంద్రాల భవ నాలను, రూ.20.80 లక్షలతో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవ నాలను నిర్మిం చారు. గర్భాం సమీపంలోని జగ నన్న లేఅవుట్ ఏర్పాటు చేసి 152 మందికి ఇళ్ల పట్టాలు, ఇళ్లు, అలాగే సొంత స్థలాలు ఉన్న మరో 60 మందికి ఇళ్లు మంజూరు చేసి నిర్మాణాల కోసం రూ.2.65 కోట్లు బిల్లుల కోసం ప్రభుత్వం కేటాయించింది. నాడు-నేడు కార్యక్రమంలో భాగం గా గర్భాం ఉన్నతపాఠశాలలో రూ.66 లక్షలతో అభి వృద్ధి పనులు చేపట్టడంతో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచారు. విద్యార్థుల కోసం బెంచీలు సమకూర్చారు. తరగతిగ దుల్లో ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేశారు. మధ్యాహ్న భోజనాల కోసం ప్రత్యేక షెడ్డు నిర్మించడంతో పాటు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అలాగే జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఈ సచివాలయాల పరిధి గ్రామాల్లో లక్షల రూపాయలు వెచ్చించి ఇం టింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు.

గర్భాం సచివాలయం-1, 2 పరిధిలో పథకాల లబ్ధిదారులు, అందిన నగదు వివరాలు..

పథకం	లబ్ధిదారులు	నగదు
అమ్మఒడి	888	రూ.3,83,77,152
జగనన్న విద్యాదీవెన	630	రూ.1,09,91,620
జగనన్న వసతిదీవెన	345	రూ.61,08,811
రైతుభరోసా	1,142	రూ.5,65,05,150
రైతులకు సున్నా వడ్డీ	295	రూ.7,24,816
పింఛన్లు	1286	రూ.14,75,12,500
వైఎస్సార్ చేయూత	730	రూ.3,43,12,500
వైఎస్సార్ ఆసరా	1,961	రూ.4,70,44,124
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	46	రూ.11,45,000
వెఎస్సార్ ఆరోగ్యశ్రీ	417	రూ.1,50,31,452
జగనన్న గృహకల్ప	212	రూ.2,65,71,052
వైఎస్సార్ వాహనమిత్ర	58	రూ.16,50,000
జగనన్నచేదోడు	89	రూ.20,40,000
వైఎస్సార్ బీమా	22	రూ.28,29,999
వైఎస్సార్ పెళ్లి కానుక	5	రూ.2,50,000
రైతులకు ఇన్‌పుట్‌సబ్సిడీ	26	రూ.1,03,300
డ్వాక్రా సున్నావడ్డీ	2,246	రూ.46,16,414



గర్భాం రైతుభరోసా కేంద్రం -2



గర్భాం-గరివిడి ప్రధానరహదారి నుంచి లెంకపేట గ్రామం వరకు నిర్మించిన బీటీ రోడ్డు

ఒకటో తేదీ ఉదయాన్నే పింఛన్ అందుతోంది..



వలంటీర్లు ప్రతీ నెల ఒకటో తేదీ ఉదయాన్నే ఇంటికి వచ్చి పింఛన్ అం దజేస్తున్నారు. గతేడాది డిసెంబర్ వరకు పింఛన్ నెలకు రూ.2,750 అందేది. జనవరి నుంచి రూ.3 వేలు ఇస్తున్నారు. ఎవరి మధ్యవ ర్తిత్వం, సిఫార్సులు లేకుండానే పింఛన్‌లు, పథకాలు ప్రజలకు ప్రస్తుతం అందుతున్నాయి. గత ప్రభుత్వంలో పింఛన్, ఇతర పథకాలు కావా లంటే అధికారులు, ప్రజాప్ర తినిధుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. పింఛన్ డబ్బుల కోసం పం చాయతీ కార్యాలయం వద్ద కాపలా ఉండాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ ఇబ్బందులు లేవు.

– వై.అప్పారావు, గర్భాం, మెరకముడిదాం మండలం

చేయూత ద్వారా రూ. 56 వేలు అందాయి..



వైఎస్సార్ చేయూత పథకం ద్వారా రూ.18,750 చొప్పున ఇప్పటి వరకు మూడు దఫాల్లో రూ.56,250 అందాయి. నాలుగో దఫా డబ్బు లను కూడా త్వరలో నాబ్యాంకు ఖాతాలో వేస్తా మని అధికారులు చెబుతున్నారు. సీఎం జగన్ అమలు చేస్తున్న పథకాలు మాలాంటి పేదలకు ఎంతో ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయి. సచివాల యాల ద్వారా ప్రభుత్వ సేవలు, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య సేవలు గ్రామాల్లోనే అందుతున్నాయి.పేద ప్రజల కోసం జగనే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాం.

– బూటు వరాలమ్మ, గర్భాం, మెరకముడిదాం,మండలం

గ్రామాల రూపురేఖలు మారాయి..



మా గ్రామం ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరం లో ఉండేది.వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల రూపురేఖలు మారిపో యాయి. మా గ్రామం మేజర్ పంచాయతీ కావ డంతో రెండు సచివాలయ, రైతు భరోసా కేం ద్రాల భవనాలను, ఒక విలేజ్ హెల్త్ క్లినిక్ భవ నాన్ని నిర్మించారు. ప్రజలకు ప్రభుత్వ సేవల న్నీ గ్రామంలోనే అందుతున్నాయి. గ్రామాలను అనుసంధానిస్తూ తారురోడ్లు, వీధుల్లో సీసీ రోడ్లు వేశారు.

– గాబ్రియల్, గర్భాం సర్పంచ్, మెరకముడిదాం మండలం



నాడు-నేడులో భాగంగా గర్భాం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బెంచీలు



గర్భాం- గరివిడి ప్రధానరహదారిలో పెట్రోల్ బంక్ నుంచి గర్భాం మంచినీటి కోనేరు వరకు నిర్మించిన బీటీ రోడ్డు



గర్భాం- గరివిడి ప్రధానరహదారి నుంచి బోడందొరవలస మీదుగా చెల్లాపురంనకు నిర్మించిన బీటీ రోడ్డు



గర్భాం వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్

నడక వంతెన నిర్మాణానికి సంతకాల సేకరణ



ప్రజల సంతకాలను సేకరిస్తున్న సీఐటీ యూ నాయకుడు అప్పారావు

కొత్తవలస: స్థానిక రైల్వే అండర్ బ్రిడ్జిపై నడక వంతె న,అండర్ బ్రిడ్జి లోపల ఫుట్‌పాత్ ఏర్పాటు చేయా లని కోరుతూ సీఐటీ యూ నాయకుడు గాడి అప్పా రావు మండల కేంద్రంలో ఆదివారం సంతకాల సేక రణ చేశారు. కొత్తవలస రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులకు సోమవారం భూమి పూజ చేసేందుకు వచ్చే అధికారులకు వినతిపత్రంతో పాటు, సంత కాల ప్రతులను అందజేస్తానని చెప్పారు. అలాగే కరోనా కారణంగా అప్పట్లో కొత్తవలస రైల్వే స్టేషన్ లో పలు రైళ్ల హాల్ట్‌లను ఎత్తేశారని, వాటిని పునరు ద్ధరించాలని కోరనున్నట్లు పేర్కొన్నారు.

హైవే మరమ్మతులు



రోడ్డు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

గజపతినగరం: మండల కేంద్రంలో జాతీయ రహదారి ఎత్తుపల్లాలుగా ఉండడంతో నేషనల్ హైవే డీఈ నరసింహమూర్తి ఆధ్వర్యంలో మర మ్మతులు చేయిస్తున్నారు. జేసీబీతో రోడ్డుపై పొరను తొలగించి, మళ్లీ తారువేస్తున్నారు. పనులు చురుగ్గా సాగుతున్నాయి.

నేడు వైశ్య,వర్తకులతో మంత్రి బొత్స సమావేశం

చీపురుపల్లి: నియోజకవర్గంలోని వైశ్యకులస్తు లు, వర్తక సంఘాలతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం సమా వేశం కానున్నార ని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్య దర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యా హ్నం 3 గంటలకు పట్టణంలోని వైశ్యవర్తక సం ఘ భవనంలో సమావేశం ప్రారంభమవుతుం దని వైశ్యకులస్తులు, వర్తక సంఘాలు హాజరు కావాలని కోరారు.

కొప్పల వెలమలకు ప్రాధాన్యం ఇవ్వాలి



మాట్లాడుతున్న వెలమ సంక్షేమ సంఘం సెంట్రల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు చినబాబు

గజపతినగరం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ సీట్ల కేటాయింపులో అన్ని రాజకీయ పార్టీల కొప్పల వెలమ కులస్తులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఉత్తరాంధ్ర కొప్పల వెలమ సంక్షేమ సంఘాల తరపున ఆ సంఘం సెంట్రల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు చుక్క చినబాబు డిమాండ్ చేశారు. పురిటిపెంట గ్రామంలోని పాల్తేరు వారి కల్యాణ మండపంలో మండల కొప్పల వెలమ సం ఘం అధ్యక్షుడు దొగ్గ దేవుడు బాబు అధ్యక్షతన ఉత్త రాంధ్ర కొప్పల వెలమ సంక్షేమ సంఘం ప్రతి నిధుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఉత్త రాంధ్రలో 13 ఎమ్మెల్యే, 4 ఎంపీ స్థానాలు కొప్పల వెలమలకు ఇవ్వాల న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొప్పల వెలమ కులస్తులు 32 లక్షల మంది ఉన్నా రని, నాలుగైదు రోజుల్లో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులను కలిసి వినతిపత్రాలు సమర్పించను న్నట్లు చెప్పారు. పలు మండలాల వెలమ సంక్షేమ సంఘ అధ్యక్షులు,కార్యదర్శులు గంట అప్ప లనాయుడు, గుణుపూర్ రామారావు, బొత్స వరప్ర సాద్, చలుమూరు నాయుడు బాబు, శీరం రెడ్డి సత్యనారాయణ, డి.రఘునాథమూర్తి, పి.గుణాకర రావు, టి.కాశీ నాయుడు, డి.దేవుడు బాబు, ఎస్.పోతురాజు, ఆర్.వెంకటత్రినాథరావు, డి.దు ర్గాప్రసాద్, టి.కృష్ణమూర్తినాయుడు, సీహెచ్.రామ కృష్ణ, కె.సూర్యనారాయణ, ఏ.శంకరరావు తదితరు లు పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధం

బొండపల్లి: ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, రోడ్లకు ఇరువైపులా, చెరువు గట్లు, పొలాల గట్లపై నాటేందుకు అవసరమైన మొక్కలు ఉచితంగా పం పిణీ చేసేందుకు స్థానిక వనమిత్ర కేంద్రంలో సిద్ధం గా ఉన్నాయి. ఈ ఏడాది 45 వేలకు పైగా మొక్క లను అటవీశాఖ అధికారులు వనమిత్ర కేంద్రంలో పెంపకం చేపట్టారు. ఉపాధి హామీ పథకం నిధు లు 50 శాతం, అటవీశాఖ నిధులు 50 శాతంతో ఇక్కడ మొక్కల పెంపకం చేపట్టినట్లు ఫారెస్టు సెక్షన్ ఇన్‌చార్జి అధికారి ప్రసాదరావు ఆదివారం తెలిపారు.కానుగ, వేప, ఎర్ర చందనం, యేగిస, నేరేడు, బాదం మొక్కలు నర్సరీలో ఉన్నాయని చెప్పారు. వర్షాలు ప్రారంభమైన తర్వాత వీటిని పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.



వనమిత్ర కేంద్రంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న వివిధ రకాల మొక్కలు

రూ. కోటితో రోడ్డు పునరుద్ధరణ



పునరుద్ధరణ పనుల తర్వాత కొత్తవలస -దేవరాపల్లి రోడ్డు

కొత్తవలస: మండల కేంద్రం కొత్త వలస నుంచి దేవరాపల్లి వెళ్లే ఆర్ అండ్‌బీ రోడ్డును కోటిరూపాయల తో ప్రభు త్వం పునరుద్ధరించింది. గతేడాది కురిసిన భారీ వర్షాలకు తుమ్మికాపల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర నుంచి వియ్యంపేట గ్రామ సమీపం వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతింది. అలాగే ఈ రోడ్డుకు సమీపంలోనే గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ పనులకు భారీవాహనాలతో మెటీరియల్ రవాణా చేయడం వల్ల రోడ్డు అధ్వా నంగా తయారైంది. దీంతో ఈమార్గంలో ప్రయాణించే వారు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. సమస్యను పలు వురు నాయకులు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసు కువెళ్లి రోడ్డు పునర్నిర్మాణానికి సుమారు కోటి రూపాయలు మంజూరు చేయిం చారు. ఈ నిధులతో తుమ్మికాపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి వియ్యంపేట గ్రామ సమీపం వరకు 2.6 కిలోమీటర్ల మేర రోడ్డు పునరుద్ధరణ తాజాగా పూర్తి చేశా మని ఆర్‌అండ్‌బి డీఈ శ్రీనివాసరావు చెప్పారు.

ప్రశాంతంగా గ్రూప్ -2 పరీక్ష



శృంగవరపుకోట: పరీక్ష ప్రారంభానికి ముందుకు కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జేడీ విశ్వేశ్వరరావు

శృంగవరపుకోట: మండలంలోని భవానీనగర్ వద్ద ఉన్న డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్‌స్కూల్‌లో ఆదివారం గ్రూప్-2 పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షకు 300 మంది హాజరు కావాల్సి ఉండగా 231 మంది హాజర య్యారు. పరీక్షలకు ప్రత్యేకాధికారిగా వ్యవహరిం చిన జాయింట్ డైరెక్టర్ విశ్వేశ్వరరావు, పరీక్ష ప్రారం భానికి ముందుగానే ఏర్పాట్లు, సీటింగ్, లైటింగ్, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కొత్తవలస ఎంఈఓ బి.శ్రీనివాస్, సూప రింటెండెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.రమేష్ పరీక్షల నిర్వహణను పర్యవే క్షించారు.

చీపురుపల్లిలో..

చీపురుపల్లి: ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో పట్టణంలోని నాలుగు కేంద్రాల్లో ఆదివారం గ్రూప్-2 పరీక్ష నిర్వ హించారు. బి.ఆర్.అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలిక ల కళాశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, శ్రీనివాసా జూనియర్, ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం చెక్కులు అందజేస్తున్న మోహన్ ఆర్.సొంటెక్కే తదితరులు

జామి: అర్క ఫౌండేషన్ విశాఖపట్నం వెస్ట్ టీమ్ ఆధ్వర్యంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఇద్దరికి ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ప్రధా నమంత్రి పి.వి.నర సింహారావుకు కేంద్ర ప్రభుత్వం భార తరత్న అవార్డు ప్రకటించిన నేపథ్యంలో ఆయ న్ని స్మరించుకుంటూ మండల కేంద్రంలో అర్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కార్య క్రమం నిర్వహించారు. అతిథులుగా హాజరైన ఎల్ అండ్‌టీ వైజాగ్ వెసల్ ప్రాజెక్ట్ హెచ్‌ఈ ప్లానింగ్ డీజీఎం మోహన్ ఆర్.సొంటెక్కే, మాజీ మంత్రి పడాల అరుణ, తదితరులు పి.వి.నరసింహారావు చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పిం చారు. అనంతరం పక్షవాతంతో బాధపడుతున్న మండల కేంద్రానికి చెందిన మహిళ ఆశపు పేర్రా జుకు రూ.10వేలు, వెన్నెపూస సమస్యతో బాధపడు తున్న వెంకటరావు కు రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. స్థానిక సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, మం డల దేవాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆంద్ర గోపాలకృష్ణ, ట్రస్ట్ సభ్యులు, గ్రామపెద్దలు తదిత రులు పాల్గొన్నారు.